MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 17-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

- దరఖాస్తులు ఆహ్వానిస్తుండటంతో పెరుగుతున్న సంఖ్య
- జిల్లాలో తెరపైకి వస్తున్న పలువురు సీనియర్ల పేర్లు
- అధిష్ఠానం మద్దతు కోసం ఆశావహుల ఆరాటం
- మంత్రులు, ఎమ్మెల్యేలతో టచ్‌లోకి ముఖ్య నేతలు
- 16న జిల్లాలో పర్యటించనున్న అబ్జర్వర్ల బృందం



కాంగ్రెస్ జిల్లా కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం ముఖ్య నేతల మధ్య పోటీ నెలకొంది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ త్వరలో డీసీసీ పదవులు భర్తీ చేసేందుకు సన్నద్ధం అవుతుండటంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డీసీసీ పదవి కోసం ఇప్పటికే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రాష్ట్రంలో పదవుల నియామకం చేపట్టనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడ్డ నేతలు, జిల్లా స్థాయిలో పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడ్డ ముఖ్య నాయకులకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని, త్వరలో నామినేటెడ్‌తో పాటు పార్టీ పదవుల కేటాయింపు ఉంటుందని అధిష్ఠానం ప్రకటించడంతో ఆ పార్టీ క్యాడర్‌లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

2లో

# రూ.3.20కోట్ల విలువైన 1061 సెల్‌ఫోన్‌లు రికవరీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తప్పిపోయిన, చోరీకి గురైన 1061సెల్‌ఫోన్‌లను సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)పోలీసులు రికవరీ చేశారు. ఈ సెల్‌ఫోన్‌ల విలువ సుమారు 3.20కోట్ల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు గురువారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైమ్ డీసీపీ ముత్యంరెడ్డి, అదనపు డీసీపీ రామ్‌కుమార్‌తో కలిసి సంబంధిత యజమానులకు ఫోన్‌లను అందచేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. గడిచిన 45రోజుల్లో తప్పిపోయిన, చోరీకి గురైన రూ.3.20 కోట్ల విలువ చేసే 1061సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్‌మెంట్

మిగతా 2లో



# మంచాలలో రేవ్‌పార్టీ

**25 మందిపై కేసు నమోదు**

రంగారెడ్డి,:రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లింగంపల్లి ఫాం హౌస్‌లో నిర్వహిస్తున్న రేవ్ పార్టీని బుధవారం అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు లింగంపల్లి సమీపంలోని ఫాంహౌస్‌లో మహిళలతో కలిసి రేవ్ పార్టీ నిర్వహిస్తున్నట్టు సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, మంచాల సీఐ మధు ఆధ్వర్యంలో రిసార్టుపై దాడిచేశారు. రిసార్టులో నగరానికి చెందిన 25 మంది పురుషులు, 8 మంది మహిళలు మద్యం మత్తులో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఘటనాస్థలంలో బీర్లు, మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని 25 మందిపై కేసు నమోదు చేశారు. నగరానికి చెందిన సప్తగిరి అనే వ్యాపారి స్నేహితులు 24 మంది కలిసి పార్టీ చేసుకునేందుకు బుధవారం రిసార్టుకు వచ్చారు. మరో 8 మంది మహారాష్ట్రకు చెందిన యువతులు ఉన్నారు. పోలీసులు వీరందరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.2లక్షల నగదు, 10 కార్లు స్వాధీనం చేసుకున్నారు.

# డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో

దీంతో పదవులు ఆశిస్తున్న నాయకులు ఎమ్మెల్యేల ద్వారా పార్టీ అధిష్ఠానానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. డీసీసీ పదవిని జిల్లాలోని శాసనసభ్యులకే ఇవ్వాలని గతంలో పార్టీ సూత్రప్రాయంగా నిర్ణయించినప్పటికీ, ఇతర ముఖ్య నేతలకే ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో డీసీసీ పదవుల అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష నియామకం కోసం పీసీసీ ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలో డీసీసీ పదవిని ఆశిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు జిల్లాలో పర్యటిస్తున్న ఏఐసీసీ పరిశీలకులను కలిసి దరఖాస్తులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఇప్పటికే సూచించారు. దీంతో జిల్లాలోని పలువురు సీనియర్ నేతలు, క్రియాశీలకంగా ఉన్న వారు దరఖాస్తు సైతం చేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ ఉన్నారు. రెండు పర్యాయాలుగా ఆమె పదవిలో ఉన్నారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పార్టీ కోసం కష్టపడ్డ పలువురు సీనియర్ నాయకులు ఉండగా, వారంతా ప్రస్తుతం ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేల కనుసన్నల్లో పయనిస్తున్నారు. దీంతో స్వతహాగా డీసీసీ పదవిని అలంకరించే స్థాయి గల వ్యక్తుల కోసం అధిష్ఠానం అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన పలువురు సీనియర్ల జాబితాను ఇప్పటికే తెప్పించిన అధిష్ఠానం వారితో దరఖాస్తు కూడా చేయించినట్లు తెలుస్తోంది. డీసీసీ పదవి కోసం జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుంచి పలువురు సీనియర్లు పోటీ పడుతున్నారు. మంచిర్యాల నియోజక వర్గం నుంచి ప్రస్తుత అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మరోమారు డీసీసీ పదవిని అలంకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండు పర్యాయాలు పదవిని అలంకరించిన ఆమెకు క్యాడర్‌ను ఏకతాటిపై ఉంచారన్న పేరు ఉంది. ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటారనే పేరు ఉంది. ప్రస్తుతం పదవిని అలంకరిస్తున్న కొక్కిరాల సురేఖనే మరోమారు కొనసాగించవచ్చుననే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే సురేఖ ఇప్పటికే రెండుసార్లు డీసీసీ అధ్యక్షురాలిగా పనిచేసినందున మళ్లీ ఆమెకే ఇవ్వకపోవచ్చుననే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారిలో జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు కేవీ ప్రతాప్ కూడా ఉన్నారు. ఆయన మంత్రి గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారికి మద్దతుగా ప్రచారంలో కూడా పాల్గొన్నారు. ప్రతాప్ తనదైన శైలిలో ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

## ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :**

**మంచిర్యాల** జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మితమవుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించి వ్యాపారాలు చేసి ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం




నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం

**వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్**

**లక్షెట్టిపేట,** రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గురువారం సాధారణ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే వివరాలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నట్టు తెలిపారు. ఓ పీ, ఐ పీ ల సంఖ్య గతంలో కంటే ఎక్కువగా పెరిగిందని వివరించారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఉద్యోగుల హాజరును పరిశీలించినట్లు తెలిపారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో విధులు నిర్వహణపై వివరాలు సేకరించినట్లు వివరించారు. ల్యాబ్, స్కానింగ్ ఇతర సేవలు అందుబాటులో ఉన్నాయని రోగులకు తెలిపారన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత విషయంలో మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. రోగులకు అన్ని సేవలు అందుతాయని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఆసుపత్రి ఖాళీగా ఉన్నటువంటి వైద్యుల పోస్ట్ లను భర్తీ చేస్తామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.






## తెలంగాణ రాష్ట్రం 2014 విద్యా విధానం, ప్రగతి పథం ద్వారా విద్యా రంగంలో సమగ్ర మార్పు సాధించబోతుంది

అనుభవం తెలంగాణలో విద్యా, పరిశ్రమల అనుసంధానానికి ఎంతో తనకు ఉపయోగపడుతుందన్నారు. కొత్త విధానం ఆంగన్వాడీ నుంఛి విశ్వవిద్యాలయం వరకు సమగ్ర మార్పులు తీసుకువస్తూ, ఉద్యోగాలను కోరుకునే యువతను కాకుండా ఉద్యోగాలను సృష్టించే నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, 2023-24 లో 87 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2030 నాటికి రెండింతలు అవుతుందని తెలిపారు. విద్యా వ్యవస్థను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని, పారంపరిక జ్ఞాన కేంద్రిత విద్యా విధానం నుంఛి నైపుణ్య ఆధారిత విధానానికి మార్పు అవసరమని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన టి-గేట్ అలాగే ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్లు (ఐటిఐసి) త్వరలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించబోతున్నాయని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వివరించారు .విద్యార్థులు తరగతి గదుల్లో మాత్రమే కాకుండా పరిశ్రమల్లో కూడా ప్రాక్టికల్ అనుభవం పొందేలా పాఠ్యాంశాలను రూపొందిస్తున్నామన్నారు .రాష్ట్రంలో స్థాపించబడిన కొత్త విశ్వవిద్యాలయాలు వచ్చే విద్యా సంవత్సరంలో 5 వేల మంది విద్యార్థులను చేరదీసేలా విస్తరించనున్నాయని, అలాగే ఎ-%×% ఆధారిత డిజిటల్ యూనివర్స్ ప్లాట్‌ఫారమ్ ద్వారా 1 లక్ష మందికి పైగా విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2026 నాటికి 200 ఎ-%×% స్టార్టప్‌లకు మద్దతు, 200 ఎకరాల్లో ఎ-%×% పార్క్ అభివృద్ధి ప్రణాళికలో ఉందన్నారు .కోర్ ఇంజినీరింగ్ రంగాలు మళ్లీ బలోపేతం కావాలని, ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ప్రతిభావంతులైన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్‌లో డిగ్రీల కంటే స్కిల్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, ఆటోమేషన్ మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వల్ల తెలంగాణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యా రంగంలో ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, ఎంట్రప్రెన్యూర్షిప్‌ను ప్రోత్సహిస్తూ యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**దండేపల్లి,అక్టోబర్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మదర్ థెరిసా పాఠశాలకు చెందిన కన్నెపల్లి గ్రామానికి సంబంధించిన విద్యార్థిని జి. మాన్యజ 6వ తరగతి ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ జార్జ్, మేనేజర్ షైన్, కరస్పాండెంట్ లింటో పి ఈ టి లు సుద్దాల దీపిక, గారె పవన్ తెలిపారు. తేది అక్టోబర్ 16, 17, 18 వ తేదీలలో హైదరాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది.



# బంద్ ఫర్ జస్టిస్ జయప్రదం చేయండి

సాయిని యాదగిరి

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్వర్ణకారుల భవనంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన,అఖిలపక్ష పార్టీ లు,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఈ సమావేశం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ బంద్ ఫర్ జస్టిస్ అనే పిలుపుతో రేపు 18 న జరగబోయే బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పిలుపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ ,ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు



పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలా చారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని భిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి,శేర్ల శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి చేకూరి అజయ్, జువ్వ గోని శంకరయ్య, మస్క నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధి శిక్షణకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ రెండు లక్షల యాభై వేల ఆర్థిక సహాయం

క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ మహిళ సమైక్య గ్రూప్ మహిళలకు స్వయం శిక్షణ ఉపాధి కొరకు మరియు మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించడానికి మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి లక్ష యాభై వేల రూపాయలు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ నిధులతో అవసరమైన కుట్టు యంత్రాలు ఇతర సామాగ్రి కొనుగోలు చేసి మహిళలు స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సమైక్య గ్రూప్ సభ్యులు ప్రేమలత చంద్రకళ లలిత శారద జయశ్రీ వసంత,



భాగ్యలక్ష్మి, మంజుల,తార,బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మణరావు నీలం సతీష్ రాములు శ్రీకాంత్ నవీన్ మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 18న బీసీ రిజర్వేషన్ బంద్ కు BSFI పూర్తి మద్దతు.

**బీసీలబంద్ కు అందరూ సహకరించాలి %దీూఖీ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్.**

కోదాడ అక్టోబర్ 16 క్రైమ్ మిర్రర్: స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ వద్ద %దీూఖీ×% బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో %దీఇ% రిజర్వేషన్ లకు సంబంధించి 18 వ తారీఖున బంద్ కు %దీూఖీ×% బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు %దీూఖీ×% రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ మీడియా సమావేశంలో తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని, ఎవరి జనాభా ఎంత ఉన్నారో వారికి అంతే వాట ఇవ్వాలంటూ కాన్షీరామ్ చెప్పిన విధంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని %దీూఖీ×% డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నెల 18 న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు బీసీలు అంత మద్దతు తెలుపుతూ




ముందుకు రావాలని అని కర్ల ప్రేమానంద్ అన్నారు. ఈ కార్యక్రమం లో %దీూఖీ×% జిల్లా నాయకులు నల్లఅఖిల్ మరియు కోదాడ నియోజకవర్గ నాయకులు హేమంత్,ప్రణీత్, శివ, సృజన్,కార్తీక్ తదితరులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా - అంబోజు అనిల్ కుమార్

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16(క్రైమ్ మిర్రర్): వరంగల్ జిల్లా జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగుతున్న ఇండియన్ ఓపెన్ అండర్- 23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు



భువనగిరి పట్టణానికి చెందిన అంతర్జాతీయ మాస్టర్ క్రీడాకారుడు అంబోజు అనిల్ కుమార్ జాతీయస్థాయి సాంకేతిక అధికారిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ క్రీడాకారులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జాతీయస్థాయి రాష్ట్రస్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా పనిచేసే బాధ్యత నాపై నమ్మకం ఉంచి సాంకేతిక అధికారులకు బాధ్యతలు అప్పజెప్పిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, టెక్నికల్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా ఎన్నిక కావడం పట్ల శాంతి స్పోర్ట్స్, అసోసియేషన్ సభ్యులు సీనియర్ క్రీడాకారులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ం

# ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే

ఈతాప రాములు

క్రైమ్ మిర్రర్ వలిగొండ:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను



కాలరాయడమేనని సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరంమాట్లాడుతూ బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయనవిమర్శించారు.బీసీల రిజర్వేషన్ అమలుపై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయనవిమర్శించారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దళారులకు ధాన్యాన్ని అమ్మకూడదు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు విని యోగించుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కోరారు. గురువారం మండలం లోని నూతనకల్, గుండ్ల సింగారం, ఎడవెల్లి,తాళ్ల సింగారం,వెంకేపల్లి చిల్పకుంట్ల, ఎర్రపహాడు, దిర్శన పెల్లి, అలుగునూరు తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి క్వింటాకు 2389?మద్దతు ధరను పొందాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో ఏపీఎం వెంకటరెడ్డి,సిసి సునీత,బి.ఉదయ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్



కృష్ణ,పాతులోత్ దామోదర్ నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, కేంద్రం నిర్వాహకులు భాగ్యలక్ష్మి,శైలజ ,కవిత,ఇరుగు శ్రీలత యాకస్వామి, లింగాల సత్తయ్య,గంట వెంకన్న, జ్యోతి, బత్తుల సరిత, రైతులు కందాళ శంకర్ రెడ్డి, బాణాల సత్యనారాయణ రెడ్డి, బత్తుల విజయ్ కుమార్,నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల MRO ఆఫీస్ అధికారులను సస్పెండ్ చేసిన. కలెక్టర్ తేజస నందలాల్ పవర్

**మునగాల అక్టోబర్ 16 క్రైమ్ మిర్రర్:** సూర్యాపేట జిల్లా అధికారులకు కలెక్టర్ బిగ్ షాక్ ఇచ్చారు. అధికారుల పనితీరును తెలుసుకునేందుకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం మునగాల తహసీల్దార్ కార్యాలయానీ కి ఆకస్మిక తనిఖీకి వెళ్లారు. కానీ ఉదయం 11 గంటలు దాటికి సగానికి పైగా రెవెన్యూ అధికారులు ఆఫీసుకు రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఆఫీసులో సిబ్బంది సమయపాలన పాటించరా అని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. వెంటనే విధులకు గైర్హాజరు అయిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్యాలయ సిబ్బంది గైర్హాజరుపై వివరణ ఇవ్వాలని తహసీల్దార్‌కు కోరారు. కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ సంఘటన జిల్లా అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది. ముఖ్యంగా ఇష్టానూసారంగా విధులకు హాజరవుతున్న అధికారుల



వెన్నుల్లో వణుకు తెప్పిస్తోంది. ప్రస్తుతం మునగాల తహసీల్దార్ ఆఫీసులో సగానికి పైగా సిబ్బంది సస్పెండ్ కావడం సూర్యాపేట జిల్లాలో సంచలనంగా మారింది. మరోవైపు కలెక్టర్ చర్యలపై జిల్లా ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బి ఆర్ఎస్ విజయం ఖాయం: గుత్తి రామచందర్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల లో బి ఆర్ ఎస్ విజయం ఖాయమని బి ఆర్ ఎస్ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గుత్తి రాంచందర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలోభాగంగా గురువారం షేక్పేట్ డివిజన్ లోని బూత్ నంబర్ 10, మారుతి నగర్ లో బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న అమలుకు నోచుకోలేదని మళ్లీ కాంగ్రెస్ ను గెలిపిస్తే బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఎత్తేస్తాడని తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన కావాలంటే కారు గుర్తుకే ఓటేయలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, రాజేశ్వర్ రెడ్డి, హెలియా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.


# మత్స్యాద్రి దేవస్థానంలో హుండీ లెక్కింపు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం భక్తులు సమర్పించిన కానుకల హుండీలు విప్పి లెక్కించగా 114 రోజులు 3 నెలల 22 రోజులులకు గాను రూ.11,89,195/-లు మరియు నిత్యాన్నప్రసాదం రూ.4,236/లు ఆదాయము వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ శ్రీకొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి మోహన్ బాబు తెలిపారు.ఈలెక్కింపు సహాయ కమీషనర్,దేవాదాయ ధర్మదాయ శాఖ,నల్లగొండ బాస్కర్ పర్యవేక్షణలో జరిగినది.ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం ధర్మకర్తలు బండి రవి, అంబాల ఊషయ్య, ఈతాప రాములు, కందుల శ్రీను, అర్చకులు మరియు సిబ్బంది,భక్తులు, కెనరా బ్యాంకు సిబ్బంది వెంకట్, స్వామి, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు వరంగల్ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్స్, సైబర్ నేరాలపై, టి సేఫ్ యాప్ పై అవగాహన సదస్సు

షీ టీమ్ ఎస్ ఐ మల్లేష్




**కోదాడ అక్టోబర్ 16 క్రైమ్ మిర్రర్:** కోదాడ: సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో, కోదాడ షి టీమ్ సిబ్బంది పట్టణంలో గల సుగుణ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ షి టీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ షీ టీమ్స్, మహిళల భద్రత మరియు రక్షణ, సైబర్ నేరాలు మరియు %ు% సేఫ్ యాప్ ను ప్రయాణిస్తున్నప్పుడు ఉపయోగించుకోవాలని తెలిపినారు. ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు షీ టీమ్ మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, కానిస్టేబుల్ సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ రక్షణ కు పాటుపడుదాం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం గావించడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యమని ఆర్ఎస్ఎస్ సహ విభాగ్ ప్రచారక్ ఎం.మదుసుధన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ విజయదశమి నాటికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల ఏండ్ల నుంచి సనాతన హిందూ ధర్మం ఉందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని పేర్కొన్నారు. శాఖ ఆధారంగా హిందువుల్లో ఐక్యతను చాటేందుకు కృషి చేస్తుందని ఉత్సవాల నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఇంటింటి జన జాగరణను చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. స్వయం సేవకులు చేసిన కర్రసాము,తదితర విన్యాసాలు వీక్షకులను అబ్బురపరిచాయి.ఈనాటీ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్,మద్ది సంజీవరెడ్డి,మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి,బొలక గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ రైతులందరు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 106 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు కార్యక్రమంలో గోపాలమిత్ర శివాజీ, సుజాత, రైతులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం చేయండి..

**కేశంపేట ( క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు పై అనుసరిస్తున్న తీరుకు బీసీ సంఘాలు ఈనెల 18న బందుకు పిలుపునిచ్చాయని ఈ బిసి బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు మామిడి యాదయ్య గౌడ్, లెంకపోతుల కుమార్ గౌడ్,దేవేందర్ లు గురువారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని కుల సంఘాల నాయకులు, అయ్యా రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యవంతులు, ఉద్యోగస్తులు,బిసి బందుకు మద్దతు పలకాలని కోరారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల ఇవ్వాల్సిందేనని ఈనెల 18న బందుకు పూర్తిగా మద్దతు పలుకుతున్నట్లుగా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు జగన్ నాయక్, రాజు నాయక్ లు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రానికి చెందిన వడ్ల చిన్న యాదయ్య చారి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి కేశంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రమణ గౌడ్ ఐదు వేలు రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మారం వెంకటయ్య, మంగలి శంకర్, గుండ్రాతి పాండు గౌడ్, రొయ్యల అంజయ్య, ఎద్దు హరికిషన్ రెడ్డి, తిమ్మగళ్ళ ఆంజనేయులు, యాదయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఆర్ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సిపిఎం పార్టీ పిలుపు



**భువనగిరి, అక్టోబర్ 16(క్రైమ్ మిర్రర్):** రీజనల్ రింగ్ రోడ్డులో (ఆర్ఆర్ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, అలైన్మెంట్ ను మార్చాలని, భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని ఈ నెల 17న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష – వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు. ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు. మంత్రుల, ఎమ్మెల్యేల, పెట్టుబడిదారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు విమర్శించారు. 100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని, రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు. ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ, తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్, ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం , రెండు, మూడెకరాలున్న చిన్న, సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని, భూమికి భూమి ఇవ్వాలనీ, మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 17వ తేదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష – వంటావార్పు కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం, గొర్ల రాములు, నోముల యాదగిరి, అన్నపర్తి నరసింహా, అన్నపర్తి వెంకటేష్, అన్నపర్తి సురేష్, సిరికొండ భూమయ్య, అన్న మపర్తి ప్రమోద్, నల్లవళ్ళు చంద్రమౌళి, సిరికొండ ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ సంఘం చెరువులో పడి ఒక వ్యక్తి మృతి

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్):** చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో గురువారం రోజు ఓ వ్యక్తి సంఘం చెరువులో తేలుతూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడం వలన పోలీసులు అక్కడికి చేరుకుని శవాన్ని చెరువులో నుంచి బయటకి తీసి వివరాలు సేకరించారు. మృతుడు జద్వర్ల గ్రామానికి చెందిన కమ్మరి శేఖర్ గా గుర్తించారు. ఒక సంవత్సరం నుంచి మద్దూరులో నివసిస్తున్నాడు . మద్దూర్ కు చెందిన పాత సామాన్ రవి సామాన్ సామాన్ల దుకాణంలో పనిచేసుకుంటూ నివసిస్తున్నాడు. ఈనెల 12వ తేదీ రోజు ఉదయం కాలకృత్యాల గురించి ఆరు గంటల ప్రాంతంలో చెరువు దగ్గరకు వెళ్లి తిరిగి రాలేరని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎంత వెతికినా ఆచూకీ లభించలేదని తన భార్య లక్ష్మీ తెలిపారు. మృతునికి



అప్పుడప్పుడు సొమ్మరోగం వస్తుండదని ఆమె పోలీసులకు తెలిపారు. ఈ కేసు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

# తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కందాల శంకర్ రెడ్డి ఎన్నిక

**నూతనకల్ :( క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన కందాల శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈయన గతంలో విద్యార్థి, యువజన సంఘాలలో పనిచేశారు. గత 35 సంవత్సరాలుగా ప్రజాతంత్ర ఉద్యమంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్నారు. అనేక కేసులు, నిర్బంధాలను, శత్రువుల దాడులను తట్టుకొని ఉద్యమానికి అంకితమై ప్రజాతంత్ర ఉద్యమ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. 1983లో ఖమ్మం జిల్లా గోకినపల్లిలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులలో పాల్గొని దాని స్ఫూర్తితో




ప్రజా ఉద్యమాలలో అంకితమై పనిచేస్తున్నారు. అమరవీరులు తొట్ల మల్సూర్, కందాల మల్లారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అవుతూ రైతులకు గిట్టుబాటు ధర కోసం, ఐకెపిలో నెలకొన్న సమస్యలపై, అకాల వర్షాలు,వరదలు, వడగళ్ల వానలు, యూరియా కొరత వంటి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బి.ఆర్ గవాయి పై జరిగిన దాడి పై ఖండన

- రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పైన జరిగిన దాడిగా భావిస్తు స్తున్నాం
- బి.ఆర్ గవాయి పైన బూట్లతో దాడి చేయడం చాలా నేరం
- గవాయి పై దాడి చేయడం "తీవ్రవాదుల కంటే" భయంకరమైన చర్య
- నిందితున్ని వెంటనే శిక్షించాలని అడ్వకేట్ కలివేముల సుమిత్ర డిమాండ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 16:** సెప్టెంబర్ 15వ తేదీ నాడు రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ వేసిన పిటిషన్ పై విచారణ జరుగుతున్న సందర్భంలో వారు వేసిన పిటిషన్ మధ్యప్రదేశ్ లోని ఖజురహో దేవాలయంలోని ఒక విగ్రహం యొక్క తలలేదు అది విష్ణుమూర్తిగా భావిస్తూ తల అతికించమని కోరగా అది మా పరిధిలో లేదని అది పురావస్తు శాఖకు సంబంధించినది దీనిని మేము విచారించలేము అని చెప్పినప్పటికీ పదే పదే విసిగిస్తున్న సందర్భంలో మీరు భక్తుడే కదా మీ విష్ణు మూర్తిని ప్రార్థించండి అని అనడం జరిగింది. దీనికి మతోన్మాదులు మతం రంగు పోస్తూ విష్ణుమూర్తిని సనాతన ధర్మాన్ని అవమానించాడు అతడి కారును అడ్డుకోండి దాడులు చేయండి ముఖం మీద ఉమ్మేయండి అంటూ ట్విట్టర్ చేశారు. ఇది ముమ్మాటికి రెచ్చగొట్టే చర్యగా మేము భావిస్తున్నామని అడ్వకేట్ కలివేముల సుమిత్ర తన అభియాన్ని వ్యక్తం చేశారు. రాకేష్ కిషోర్ అనే న్యాయవాది గతంలో ఆర్కియాలజీ డిపార్ట్మెంట్లో పిటిషన్ వేసినప్పటికీ 1958 ప్రాచీన స్థలాలు ప్రాంతాల చట్టం కింద విగ్రహాలను పునర్ నిర్మించడం కుదరదు అని కూడా క్లియర్ గా చెప్పడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. అయినప్పటికీ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం అనేది ముమ్మాటికి కోర్టును తప్పు త్రోవ పట్టించడమే ఇది నూటికి నూరు శాతం తప్పు అని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే విషయం బయట రాద్ధాంతం చేస్తున్న సందర్భంలో వెంటనే గవాయి మీ మనోభావాలు దెబ్బతింటే నేను క్షమాపణ కోరుతున్నాను అని కూడా వివరణ ఇవ్వడం జరిగిందని సుమిత్ర అన్నారు. అయినప్పటికీ నిండు సభలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినటువంటి బి.ఆర్ గవాయి పైన బూట్లతో దాడి చేయడం చాలా నేరం అని అన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగం పైన, పార్లమెంటరీ వ్యవస్థ పైన, ప్రజాస్వామ్యం పైన దాడిగానే భావిస్తూ.. అతడిని వెంటనే విచారించి శిక్షను విధించాలని ఆమే డిమాండ్ చేశారు. లేకుంటే భారత రాజ్యాంగం, ఏకీకృత న్యాయవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుందని అన్నారు. భారత ప్రభుత్వం వెంటనే అతడిపై ఎఫ్ ఐ ఆర్ చేసి, అరెస్టు చేసి వెంటనే శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.



లేదంటే దేశవ్యాప్త ఉద్యమం మొదలైతుందని హెచ్చరించారు. ఒక అడ్వకేట్ గా న్యాయస్థానంలో భాగస్వామిగా ఉన్నటువంటి తాను వ్యక్తిగతంగా, చట్టపరంగా దీనిని పూర్తిగా ఖండిస్తున్నానని అన్నారు. భారతదేశం అనేది "సెక్యులర్ కంట్రీ "అని భారత రాజ్యాంగ ప్రవేశికలో రాసుకున్నామని గుర్తు చేశారు. ఇక్కడ ఒక మతం వారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అనేది "తీవ్రవాదుల కంటే" భయంకరమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడు కనీసం క్షమాపణ కూడా చెప్పకుండా ఈ దాడిని సమర్థించుకోవడం సిగ్గుమాలిన చర్య అని ఆమె విమర్శించారు. స్వయంగా అంబేద్కర్ ప్రధాన అనుచరుడిగా ఉన్నటువంటి కుటుంబ నేపథ్యం కలిగిన దళిత, బహుజన సామాజిక వర్గం నుండి వచ్చిన బి ఆర్. గవాయి భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానంలో అత్యున్నత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండడం జీర్ణించుకోలేక.. మనువాది రూపంలో ఉన్న రాకేష్ కిషోర్ దాడి చేయడం అనేది యావత్ అంబేద్కర్ వాదులు అందరం, మానవతావాదులం అందరం సమసమాజాన్ని కోరుకునే వారందరం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితులు విద్యకు, ఉద్యోగాలకు, సమాజానికి దూరంగా ఉండాలి అని కోరుకునే మనువాదులు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడంలో దళితులు చదువుకుంటే అత్యున్నత హోదాలో ఉంటే ఓర్వలేక, తట్టుకోలేక ఈ చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇది నిజంగా సంఘ వ్యతిరేక చర్యగా భావిస్తూ... రాకేష్ కిషోర్ ను వెంటనే శిక్షించాలి అని ఒక అడ్వకేట్ గా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నానని సుమిత్ర తెలిపారు. లేదంటే తమ యొక్క కార్యాచరణ రూపొందించుకోవాల్సి వస్తుంది తస్మాన్ జాగ్రత్త..! అని హెచ్చరించారు.

# సర్పంచుల పెండింగు బిల్లుల విడుదలకు సిఫారసు చేయండి

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12769 గ్రామ పంచాయతీలలో ఐదు సంవత్సరాల పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను ఇప్పించే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర పోలీసు కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో సర్పంచులు అప్పులు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బిల్లులు పెండింగులో ఉన్నాయని, బిల్లులు అందక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని డీజీపీకి వివరించినట్లు రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహా రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇంకా బిల్లులు చెల్లించకపోవడంతో తాజా మాజీ సర్పంచులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని డీజీపికి వివరించినట్లు చెప్పారు. పెండింగు



బిల్లుల విడుదలకు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందని తెలిపారు. తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు పత్యా నాయక్, ముథోల్ మాజీ సర్పంచ్ రాజేందర్, వరికుప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార కుభేర డిపాజిట్ స్కీమ్ ప్రారంభం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చండూరు నందు నూతనంగా స్పెషల్ డిపాజిట్ స్కీమ్ అనగా సహకార కుబేర డిపాజిట్ స్కీంను బ్యాంకు డైరెక్టర్, ఎఫ్ఏ సీఎస్ చైర్ పర్సన్ కోడి సుష్మ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ అనుముల భరత్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క వివిధ రకాలైన రుణాలతో పాటు డిపాజిట్ సేకరణ కూడా ముఖ్యమని తెలియజేసి ఇట్టి డిపాజిట్ సేకరణ మహోత్సవంలో అందరూ భాగస్వాములు కాగలరని విన్నవించినారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# సోషల్ ఆడిట్ కు పంచాయతీ రాజ్ రికార్డులు ఎందుకివ్వరు..




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలో జరుగుతున్న 14వ విడత సామాజిక తనిఖీలో, పంచాయతీ రాజ్ పనులకు సంబంధించిన రికార్డులను తనిఖీ బృందాలకు ఇవ్వలేదు. మండల వ్యాప్తంగా రికార్డులను ఇవ్వనప్పటికి, అధికారులు మాత్రం పంచాయతీ రాజ్ అధికారులపై చర్యలు తీసుకోవడం లేదు. ఇదే తంతు ప్రతి సామాజిక తనిఖీలో జరుగుతున్నప్పటికి, ఇప్పటి వరకు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజావేదికలో సామాజిక తనిఖీ బృందాలు ఈ సమస్యను బహిర్గతం చేస్తున్నప్పటికి, ప్రిసైడింగ్ అధికారులు మాత్రం ఏమాత్రం వారిపై చర్యలు తీసుకోకపోవడం అనేక ఆరోపణలు వినపడుతున్నాయి. చేసిన పనులను నిజాయితీగా చూయించుకునే విధానానికి, పంచాయతీ రాజ్ అధికారులు ఏమాత్రం పట్టింపు లేకుండా చేస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. సామాజిక తనిఖీకి రికార్డ్స్ ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. ప్రజా వేదికలో ఈ అంశంపై చర్చ జరిగినప్పటికి చర్యలు శూన్యమే.. సామాజిక తనిఖీ బృందాలలో ఎస్ఆర్పి చెన్నకేశవులు, రంజిత్, డిఆర్పిలు కె. తిరుపతయ్య, కె. వెంకటేష్, బి. బాలరాజు, శ్రీకాంత్, రజియా బేగం తదితరులు ఉన్నారు.

# కిట్స్ కళాశాల లో టాస్క్ ఆధ్వర్యంలో నైపుణ్యాబివృద్ధి పై శిక్షణ :

**కోదాడ అక్టోబర్ 16 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ లో ని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ( టాస్క్ ) ఆధ్వర్యంలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు, టాస్క్ నిపుణులు స్వప్న ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థినులకు, స్ట్రక్చర్డ్ క్వేరీ లాంగ్వేజ్ ( %బాయీ%) ను ఉపయోగించి డేటా బేస్ ను సృష్టించట నికి డేటా బేస్ లను నిర్వహించటానికి, మరియు డేటా బేస్ లను తిరిగి పొందటానికి ఉపయోగించే సాఫ్ట్వేర్ సిస్టం అని, ఒక వెబ్ అప్లికేషన్ వినియోగ దారుల సమాచారాన్ని ఏ విధంగా సేవ్ చేయాలో,( %బాయీ%) ద్వారా విద్యార్థి నులకు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, కంప్యూటర్ విభగాదిపతి స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టేంత వరకు పోరాడుతాం

"మేమెంతో మాకంత" అనే నినాదంతో ముందుకెళ్తాం




క్రైమ్ మిర్రర్ షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో 5వ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరి పాండు మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీ డిక్లరేషన్లు ప్రకటించి ఆ ప్రకటించిన ప్రకారమే ఈరోజు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ బిల్లును శాసనసభను ప్రవేశపెట్టి బిల్లును పాస్ చేయడం జరిగిందని కానీ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దాని ఆమోదించలేదు దీనివలన కేంద్ర ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుంది. ఎన్నో సంవత్సరాల నుంచి అణచివేత గురవుతున్న మేము శాసనసభలో బిల్లు పాస్ అయిందని ఎంతో సంబరపడ్డాం కానీ కొన్ని అతీతమైన శక్తులు మా బిల్లుకు అడ్డుపడి హైకోర్టులో దావా వేయడం జరిగింది చివరకు హైకోర్టులో కూడా మా బీసీలకు ఎదురు దెబ్బ తగిలింది.

**హైకోర్టులో కూడా బిల్లును కొట్టివేయడం జరిగింది.**

కానీ బీసీ బిల్లు పాస్ అయ్యేంతవరకు మా ఉద్యమాన్ని ఇలానే కొనసాగిస్తాము సుప్రీంకోర్టులో బిల్లు కొట్టి వేసిన పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టి దాన్ని చట్టంగా మార్చే వరకు ఈ రిలే నిరాహార దీక్ష ఇలానే కొనసాగురాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. "మేమెంతో మాకంత" అనే నినాదంతో ముందుకెళ్తామని 65% ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వడానికి ఎందుకు ప్రభుత్వాలు ఇలా వ్యవహరిస్తున్నాయి ఎన్ని రోజులు మేము నష్టపోవాలని వాళ్ళ ఆవేదన వ్యక్తం చేశారు. మేమెంత జనాభా ఉన్నామో అంత అడగడం లేదని 42% అయినా సరే సరిపెట్టుకుంటాం అనే ఉద్దేశంతో మేము 42 శాతాన్ని మాకు అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు ఉద్యమాలు, నిరాహార దీక్షలను చేస్తామని బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరి పాండు, జడల రాజేందర్ గౌడ్, తమ్మలి రవీందర్, బండ కృష్ణ, నక్క శ్రీనివాస్ గౌడ్, చెందిప్ప జంగయ్య, రమేష్ యాదవ్, రాపోల్ నర్సింలు, ఒగ్గు రాజు, చేవెళ్ల స్వామి, కుమ్మరి దర్శన్, మద్దూరి సత్తయ్య, గుత్తి చెన్నయ్య, గుండాల శ్రీనివాస్,గుత్తి రాజు, వెంకటయ్య, మద్దూరి రాములు, కందాడ భీరయ్య, జివ్వాల శ్రీకాంత్, అక్కమొల్ల రవి, మిద్దె శేఖర్, జీవాల బుచ్చయ్య, జీవాల బిక్షపతి, మిద్దె శ్రీశైలం, మిద్దె శేఖర్ కందాడ బీరప్ప, శ్రీరంగాపురం శ్రీశైలం, మంచంపాటి వెంకటేష్, మందుగుల మహేందర్, సందీప్ కుమార్, కుమార్, ఆంజనేయులు కృష్ణ, బండ అజయ్, బండ కుమార్, బండ మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

ప్రజాసామ్యబద్ధంగా డీసీసీ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ

తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం ప్రక్రియను పూర్తి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ కాంగ్రెస్ విధానాల మేరకు పార్టీలో కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నేరవేర్చేలా కృషి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు కందడి శివా రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధుల నిర్వహణ

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలు

నిరసిస్తూ టి. జీవన్‌రెడ్డి మాజీ మంత్రి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలు జరిగాయని నిరసిస్తూ టి. జీవన్‌రెడ్డి మాజీ మంత్రి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆందోళనకు దిగారు. జీవన్‌రెడ్డి ఆందోళనకు వస్తున్నారని సమాచారంతో మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధులు నిర్వహించారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు.





# హైదరాబాద్ తరలి వెళ్లిన వివోఏలు

మద్దిరాల క్రైమ్ మిర్రర్: నియోజకవర్గం మద్దిరాల మండలం తెలంగాణ రాష్ట్ర కమిటి ఐకెపి వివో ఎలా జేఏసీ ఇచ్చిన ఆదేశానుసారం ఈరోజు చలో హైదరాబాద్ సేఫ్ ఆఫీసు ముట్టడి చేయుటకు తరలి వెళుతున్న వివోఏలు వివో ఏలకు 1.కనీస వేతనం 20000 మరియు 58 జీవోను రద్దుపరచాలి 3. సెర్పు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి 4. ఇన్సూరెన్స్ ప్రమాద బీమా 10 లక్షల రూపాయల సౌకర్యం కల్పించాలి 5. వివో ఎలా అందరికీ ట్యాబ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి 6 .గ్రామాల్లో గ్రేడింగ్ విధానాన్ని రద్దు పరచాలి 7 ప్రతి నెల వివో ఎలా వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వెట్టి చాకిరి విధానాన్ని తొలగించాలి అని డిమాండ్ చేస్తు ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల వివో అధ్యక్షురాలు పంతం పుష్పలత ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి భాగ్యలక్ష్మి కార్యదర్శి మారిశెట్టి కళ్యాణి %d%సుమన్ పాల్వాయి బాలయ్య వెలుగు అంజయ్య షేరి రాధిక బూర్గుల రామతార చిత్తనోజ్ కళ్యాణి అందం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# గొల్లపల్లి మండల స్థాయి పోషణ మాసం..!

క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో: గొల్లపల్లి మండలంలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీ బాలింతలు, పిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవాలని ,తక్కువ ఖర్చుతో,ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించడం జరిగింది మరియు తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు మొలకెత్తిన గింజలు చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇండ్లలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి అని తెలియజేశారు.శ్రీమంతాలు ,అక్షరాభ్యాసం , అన్నప్రాసన, కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ వీరలక్ష్మి , ఈఓ పవిత్ర, సూపర్వైజర్స్ జానకి, జ్యోతి, గర్భిణీలు బాలింతలు, తల్లులు, పిల్లలు, అంగన్వాడి టీచర్లు, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.





# బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది.. 28 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో సీజ్..

- చట్టవృద్ధ కార్యకలాపాలను నిరోధించడానికే నాకాబంది
- అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచాం
- డిసిపి సురేష్ సురేష్ కుమార్, ఎసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహరాజు



**బాలానగర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మొహంతి, ఐపీస్ ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో బుధవారం రాత్రి నాకబంది నిర్వహించారు. బాలానగర్ డీసీపి సురేష్ కుమార్, ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో రాజు కలనిలోని దుర్గామాత గుడి రోడ్, గౌతమ్ నగర్ చౌరస్తా, నర్సాపూర్ చౌరస్తా, గూడెన్మెట్ చౌరస్తా ప్రాంతాలలో రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో నాకబంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఆర్డర్, సిసీఎస్, ఎస్ఓటి, ఏఆర్, స్పెషల్ పార్టీ నుండి మొత్తం 85 మంది పోలీసులు 4 బృందాలుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాహనాలను తనిఖీ నిర్వహించి, మొత్తం 674 వాహనాలను తనిఖీ చేసి, వాహన యాజమానులు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలతో పాటు, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు లేని 28 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజల భద్రతను నిర్ధారించడానికి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి ఈ నాకాబందీ కార్యక్రమాన్ని చెప్పటినట్టు అన్నారు. ఈ నాకాబంది కార్యక్రమం ద్వారా పాత నేరస్తులను గుర్తించటం, మద్యం, మాదకద్రవ్యాలు, అక్రమ నగదు బదిలీ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచటం, అంతేకాక మాదకద్రవ్యాలు సేవించిన వారిని గుర్తించడం. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే తగిన చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని కలిసిన చిట్ల దివాకర్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి కార్యాలయంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి నీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ సీనియర్ నాయకులు మేడ శ్రీనివాసరావు, ఆంజనేయ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ తల్లికి నివాళు అర్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ తల్లి గుడాల బసమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలలు అర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటయ్య గుప్తా, బిజెపి పార్టీ దోమ మండల అధ్యక్షులు మల్లేష్, చాపల గూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు గర్భిణిగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం తీసుకోవాలి.... డాక్టర్ చక్రధర్




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** జాతీయ పోషణ మాసం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం సెక్టార్ పరిధిలో దేవేందర్ నగర్ కమ్యూనిటీ హాల్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన డాక్టర్ చక్రధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటే బలమైన కుటుంబాలు ఏర్పడతాయని, బిడ్డ కడుపులో పడిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే అంతవరకు 1000 రోజులు గా పరిగణిస్తారని అన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు గర్భిణీ స్త్రీ తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారము తీసుకోవాలని తెలిపారు. ఉదాహరణకు ఆకుకూరలు, పప్పు, చిరుధాన్యాలు మొదలగునవి బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ స్పందన, జ్యోతి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల భవన్ నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాం

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై కార్యక్రమానికి కూకట్ పల్లి ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం ఆత్మగౌరవ భవనంలో మాధవరం కృష్ణారావు ని శాలువతో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల కులస్తుల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు భూమిని కేటాయించడంతో పాటు భవన్ నిర్మాణానికి సహకారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. అలై బలై వంటి కార్యక్రమాలతో అన్ని రంగాలవారినీ ఆహ్వానించి సత్కరించడం అభినందనీయమని మాధవరం కృష్ణారావు అన్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక

- అభిప్రాయాలు సేకరణ సమావేశానికి హాజరైన అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం ఎస్ పి కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం.పి రాబర్ట్ బ్రూస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొని డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల నుండి అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలియచేసారు.

